



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 14 • సంచిక : 104 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi సోమవారం 27 ఏప్రిల్ 2026 • పేజీలు : 8 • వెల 2/-


## ట్రంప్ కార్యక్రమం వద్ద కాల్పులు.. స్పందించిన ప్రధాని మోదీ



**(చట్టం) న్యూస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న విందు కార్యక్రమంలో చోటుచేసుకున్న కాల్పుల ఘటనపై భారత ప్రధాని

మిగతా 2వ పేజీలో..

# పాంచజన్యం పూరించిన కవిత!



**(చట్టం) న్యూస్ :** కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి షాక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్ధరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ

మిగతా 2వ పేజీలో..

# ఉప రాష్ట్రపతి పర్యటన మార్గాల్లో 'భద్రతా' తనిఖీ

- శ్రీకూర్మం, అరసవల్లి క్షేత్రాలను పరిశీలించిన ఏఎస్ఎల్ బృందం
- కేంద్ర అధికార బృందంతో కలిసి ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీ ఆరా
- ముస్తాబవుతున్న ఆధ్యాత్మిక క్షేత్రాలు



**(చట్టం) న్యూస్ :** భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ జిల్లా పర్యటన ఖరారైన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేస్తున్నారు. సోమవారం ఉదయం 10.50 నిమిషాలకు ఉపరాష్ట్రపతి రానుండటంతో జిల్లా యంత్రాంగం, కేంద్ర భద్రతా విభాగం సంయుక్తంగా 'అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్' ని ఆదివారం ఉదయం నిర్వహించాయి. డచ్ బంగ్లా నుంచి పర్యటన సాగే మార్గాలను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, కేంద్ర హోంశాఖ, ఉప రాష్ట్రపతి సెక్రటేరియట్ అధికారులు సమీక్షించారు.

**కేంద్ర అధికారుల పర్యవేక్షణ**

ఈ పర్యటనలో ఉప రాష్ట్రపతి కార్యాలయానికి చెందిన కీలక అధికారులు పాల్గొన్నారు. ప్రోటోకాల్ ఆఫీసర్ అమిత్ శర్మ, అశుతోష్ లతో పాటు సిఆర్పిఎఫ్ 2 ఇన్ కమాండ్ (2ఐసి) ధర్మబీర్ జాకర్ క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా పోలీసు యంత్రాంగానికి కీలక సూచనలు చేశారు.

నగరంలోని మిల్ జంక్షన్ మీదుగా నేరుగా శ్రీకూర్మం చేరుకున్న

మిగతా 2వ పేజీలో..

# కేరళలో ఘనంగా మొదలైన పూరం సంబరాలు



**(చట్టం) న్యూస్ :** కేరళ రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరుపుకునే త్రిస్సూర్ పూరం వేడుకలు తాజాగా ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం ఏప్రిల్ లేదా మే నెలల్లో నిర్వహించే ఈ సాంస్కృతిక ఉత్సవం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. త్రిస్సూర్ నగరంలోని వడక్కున్నథన్ ఆలయ పరిసరాల్లో ఈ వేడుకలు కనులపండువగా

మిగతా 2వ పేజీలో..

# తెలంగాణలో కొత్త భవన నిబంధనలు.. 5 నెలల్లో భారీ మార్పులు



**(చట్టం) న్యూస్** హైదరాబాద్‌తో పాటు తెలంగాణవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణ అనుమతుల ప్రక్రియలో ప్రభుత్వం కీలక మార్పులు చేస్తోంది. ఇందుకోసం హెచ్ఎండీఏ ప్రత్యేకంగా ఏకీకృత భవన నియమావళిని సిద్ధం చేస్తోంది. మరో మూడు నుంచి ఐదు నెలల్లో ఈ కొత్త రూల్స్ ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. దీనివల్ల సామాన్యులకు భవన నిర్మాణ అనుమతులు పొందడం మునుపటి కంటే చాలా సులభం కానుంది. ఈ కొత్త విధానం ద్వారా రియల్ ఎస్టేట్ రంగం మరింత పారదర్శకంగా మారుతుందని అధికారులు భావిస్తున్నారు.

**ఒకే భవనంలో ఇల్లు, వ్యాపారం: వర్టికల్ మిక్స్**

ఈ కొత్త చట్టంలో ప్రధానమైన ఆకర్షణ వర్టికల్ మిక్స్ పద్ధతి. ఇకపై ఒకే బిల్డింగ్‌లో కింది అంతస్తుల్లో షాపులు లేదా ఆఫీసులు పెట్టుకుని, పై అంతస్తుల్లో నివాసం ఉండేందుకు అనుమతి ఇస్తారు. ప్రస్తుతం ఇందుకు అనేక ఆంక్షలు ఉండగా, కొత్త రూల్స్ వీటిని సరళతరం చేస్తాయి. దీనివల్ల ఆఫీసుకు వెళ్లే దూరం తగ్గి, నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు కూడా తగ్గుతాయి. ముంబై, ఢిల్లీ వంటి నగరాల్లో

మిగతా 2వ పేజీలో..

# రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతపై సీఎం చంద్రబాబు సమీక్ష



**(చట్టం) న్యూస్ :** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ దొరకక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా చోట్ల స్టాక్ లేక బంకులు మూతపడటంతో జనం ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో అత్యవసరంగా మాట్లాడారు. ప్రజలు భయపడి ఒకేసారి ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడం వల్ల డిమాండ్ అకస్మాత్తుగా పెరిగిందని అధికారులు సీఎంకు తెలిపారు. స్టాక్ తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వెంటనే ఇంధనం అందుబాటులోకి తీసుకురావాలని సీఎం స్పష్టం చేశారు.

**రికార్డు స్థాయిలో అమ్మకాలు.. అధికారులకు డెడ్‌లైన్**

సాధారణ రోజులతో పోలిస్తే శనివారం ఒక్కరోజే పెట్రోల్, డీజిల్ అమ్మకాలు 50 శాతం కంటే ఎక్కువగా జరిగాయి. కొరత వస్తుందన్న ప్రచారంతో ప్రజలు బంకుల వద్ద క్యూ కట్టడం వల్ల నిల్వలు త్వరగా అయిపోతున్నాయి. సుమారు 400 పైగా బంకులు మూతపడటంపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. సరఫరాలో ఉన్న అడ్డంకులను తొలగించి పరిస్థితిని చక్కదిద్దాలని అధికారులను ఆదేశించారు. దీనిపై పూర్తి వివరాలతో కూడిన నివేదికను ఈరోజు సాయంత్రం

మిగతా 2వ పేజీలో..

# UAE సంచలన నిర్ణయం.. 50% సేవలు AIతోనే

**యూఏఈలో ఏఐ విప్లవం**



**(చట్టం) న్యూస్** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే నిర్ణయం తీసుకుంది. 2028 నాటికి ప్రభుత్వ సేవల్లో 50 శాతం పనులను ఏజెంటిక్ ఏఐ ద్వారా నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం డిజిటల్ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోంది.

**ఏజెంటిక్ ఏఐ ప్రత్యేకత**

ఈ సాంకేతికత సాధారణ ఏఐతో పోలిస్తే మరింత ముందుంది. డేటా విశ్లేషణ, నిర్ణయం తీసుకోవడం,

మిగతా 2వ పేజీలో..

# కాల్పుల ఘటనపై ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు



**(చట్టం) న్యూస్ :**వాషింగ్టన్ డీసీలోని హిల్టన్ హోటల్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న విందులో చోటుచేసుకున్న కాల్పుల ఘటనపై ప్రపంచ కుబేరుడు, 'ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ తనదైన శైలిలో స్పందించారు. ఈ దాడిని అమెరికా ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా ఆయన

మిగతా 2వ పేజీలో..

# పాంచజన్యం పూరించిన కవిత!

మొదటి పేజీ తరువాయి..

బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేచ్ఛను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగునంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్ధత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి. కవిత ప్రకటించిన ఐదు సూత్రాలను ఆచరణలో పెడితే అద్భుతాలు సాధించవచ్చు. అందుకు కావాల్సిందల్లా ప్రజల పక్షాన పోరాడడం. ఎన్నికలకు మరో రెండేళ్లు గడువు ఉంది. మహాళా రిజర్వేషన్లు కూడా వస్తున్నాయి. మహిళలను, బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసేలా ప్రణాళికలు రచిస్తే కవిత తప్పకుండా విజయం సాధిస్తారు. రాజకీయ పార్టీగా ముందు నిలబడతారు. అవినీతి లేకుండా సాగుతారన్న నమ్మకం కూడా ముఖ్యం. అందుకు వీరిందరినీ కలుపుకుని పోవడంతో పాటు, గుంటనక్కలను ఎదుర్కొనే చాణక్యం కూడా ముఖ్యం.

# ఉప రాష్ట్రపతి పర్యటన మార్గాల్లో 'భద్రతా' తనిఖీ

మొదటి పేజీ తరువాయి..

బృందం, ఆలయ పరిసరాలను పరిశీలించింది. ఆలయ ప్రవేశ ద్వారం, ప్రాంగణం, గర్భాలయ పరిసరాలను కేంద్ర అధికారులు తనిఖీ చేశారు. ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికే పాయింట్ నుంచి దర్శనం ముగించుకుని తిరిగి వెళ్లే వరకు ప్రతి అడుగును భద్రతా కోణంలో విశ్లేషించారు. ఆలయ విశిష్టతను ఉప రాష్ట్రపతికి వివరించే తీరుపై ఈవోకు పలు సూచనలు చేశారు. అనంతరం అరసవల్లి క్షేత్రానికి చేరుకున్న అధికారులు, ప్రధాన రహదారి నుంచి ఆలయం వరకు ఉన్న మార్గాలను తనిఖీ చేశారు.

ఆలయ ప్రాంగణంలో పుష్పాలంకరణ, పారిశుధ్యం మెరుగుపరచాలని, వీవీఐపీ పర్యటన సమయంలో సాధారణ భక్తులకు ఇబ్బంది కలగకుండా రద్దీని నియంత్రించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వి.ఐ.పి.లు ఆలయానికి చేరుకునే మార్గంపై ప్రత్యేక నిఘా ఉండాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్, ఆర్డీఓలు కె. సాయి ప్రత్యూష, కృష్ణమూర్తితో పాటు అరసవల్లి ఈవో ప్రసాద్ రావు, శ్రీకూర్మం ఈవో వాసు దేవరావు, అరసవెల్లి ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, పలువురు జిల్లా అధికారులు, ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఉన్నారు.

# కేరళలో ఘనంగా మొదలైన పూరం సంబరాలు

మొదటి పేజీ తరువాయి..

జరుగుతున్నాయి. దేశ విదేశాల నుండి భక్తులు, సందర్శకులు ఈ అద్భుతమైన దృశ్యాన్ని చూడటానికి భారీగా తరలివచ్చారు.

**గజరాజుల అలంకరణ ప్రత్యేక ఆకర్షణ**

ఈ ఉత్సవాల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది బంగారు ఆభరణాలతో ముస్తాబు చేసిన గజరాజుల గురించి. ఏనుగులను ఎంతో అందంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకురావడం ఈ పండుగలో ప్రధాన ఘట్టం. గజరాజుల మీద కూర్చున్న వారు రంగురంగుల గొడుగులను వేగంగా మారుస్తూ చేసే ప్రదర్శన చూపరులను మంత్రముగ్ధులను చేస్తుంది. ఈ రంగుల కోలాహలం ఉత్సవానికి కొత్త కళను తెచ్చి పెడుతుంది.

**36 గంటల పాటు సాగే వేడుక**

వడక్కున్నథన్ స్వామి సన్నిధిలో సుమారు 36 గంటల పాటు ఈ కార్యక్రమాలు నిరంతరాయంగా సాగుతాయి. మేళతాళాలు, బాజాభజంత్రీల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. సంప్రదాయబద్ధంగా సాగే ఈ వేడుకల్లో కేరళ సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ఇక్కడి బాణసంచా ప్రదర్శన, వాయిద్యాల హోరు సందర్శకులకు సరికొత్త అనుభూతిని పంచుతాయి.

# రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతపై సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజీ తరువాయి..

లోపు తనకి సమర్పించాలని గడువు విధించారు.

**ఆక్వా రైతులకు ఊరట.. తక్షణ పరిష్కార దిశగా అడుగులు**

పెట్రోల్ కొరత ప్రభావం సామాన్యులతో పాటు ఆక్వా సాగు చేసే రైతులపై కూడా పడింది. డ్రమ్ముల ద్వారా ఇంధనం కొనే రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం సూచించారు. కలెక్టర్లు మరియు మత్స్యశాఖ అధికారులు కలిసి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. బంకుల వద్ద రద్దీని నియంత్రించి, ప్రతి ఒక్కరికీ ఇంధనం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలతో త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ సరఫరా సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉంది.

# తెలంగాణలో కొత్త భవన నిబంధనలు.. 5 నెలల్లో భారీ మార్పులు

మొదటి పేజీ తరువాయి..

ఉన్న అంతర్జాతీయ ప్రమాణాలను మన దగ్గర కూడా ప్రవేశపెట్టనున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన అనుమతుల విధానం**

రాష్ట్రంలో ఎక్కడ ఇల్లు కట్టినా సెట్‌బ్యాక్, పార్కింగ్, అంతర్గత రోడ్ల విషయంలో ఒకే రకమైన నిబంధనలు ఉంటాయి. హెచ్ఎండీఏ, డీటీసీపీ పరిధిలోని వేర్వేరు రూల్స్ స్థానంలో ఈ ఏకీకృత విధానం అమలు కానుంది. ఎఫ్ఎస్ఐ, ఎఫ్ఏఆర్ వంటి పద్ధతులను ప్రవేశపెట్టడం వల్ల భవన నిర్మాణ ఖర్చుపై బిల్డర్లకు స్పష్టమైన అంచనా ఉంటుంది. పది అంతస్తుల కంటే ఎక్కువ ఉన్న భవనాల అనుమతులను హెచ్ఎండీఏ పర్యవేక్షిస్తుంది. ఈ మార్పుల వల్ల హైదరాబాద్ నగరం మరింత ఆధునిక హంగులతో కొత్త రూపు సంతరించుకోనుంది.

# కాల్పుల ఘటనపై ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి..

అభివర్ణించారు. "ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడిని చంపడానికి కూడా వారు తెగించారు" అంటూ ఆయన వ్యాఖ్యానించారు.. డొనాల్డ్ ట్రంప్, సీనియర్ అధికారులు హాజరైన ఈ కార్యక్రమంలో జరిగిన దాడి ప్రమాదకరమైన ధోరణికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.

**హిల్టన్ హోటల్‌లో అసలేం జరిగింది?**

వాషింగ్టన్ డీసీలోని హిల్టన్ హోటల్‌లో శనివారం రాత్రి వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ వార్షిక విందు జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇతర కీలక ఉన్నతాధికారులు హాజరయ్యారు. అదే సమయంలో హోటల్ వద్ద తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించడంతో తీవ్ర కలకలం రేగింది. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై ట్రంప్ దంపతులతో పాటు ఉన్నతాధికారులను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం విందును రద్దు చేశారు.

# కన్నం రఘన్న గారి ఆశయాలను కొనసాగించి తెలంగాణ లో బహుజన రాజ్యం సాధిస్తాం ....





**కన్నం రఘున్న సంస్మరణ సభ లో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 26 ,( చట్టం బ్యూరో) :** రామన్నపేటలో బహుజన నాయకుడు ఆంధ్రప్రదేశ్ బహుజన్ సమాజ్ పార్టీ తొలితరం ఉద్యమ నాయకుడు మాజీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం రఘు గారు గత వారం రోజుల క్రితం మరణించిన విషయం మనందరికీ తెలిసిందే ఈరోజు ఆయన సంస్మరణ సభను రామన్నపేటలో ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ గారు హాజరై మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణలో కన్నం రఘున్న గారి ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణలో బహుజన రాజ్యం సాధిస్తామని ఆయన దీమా వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ గారు మాట్లాడుతూ రఘున్న కన్న కలలు ఆశయాలు నెరవేర్చాలంటే ఈ బహుజన సమాజం మొత్తం ఇతర పార్టీలకు అమ్ముడుపోకుండా బహుజన సమాజ్ పార్టీని గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. తెలంగాణలో కన్నం రఘున్న గారిని కోల్పోవడం బహుజన సమాజ్ పార్టీకి తీరని లోటని ఆయన వ్యాఖ్యానించారు అదేవిధంగా కన్నం రఘున్న ఆశయాలు కొనసాగించడానికి ఆయన కలలు నిజం చేయడానికి మేమంతా కంకణ బద్ధులై పని చేస్తామని ఆయన చెప్పారు అదేవిధంగా బహుజన్ సమాజ్ పార్టీని తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి ఆయన కన్న కలల్ని నిజం చేయడానికి ప్రతి గ్రామ గ్రామాన తిరుగుతూ ఆయన కన్న కళల్ని సహకారం చేయడానికి అదే విధంగా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి శాయ శక్తుల ప్రయత్నం చేస్తామని ఆయన చెప్పారు. కాన్సిరాం గారు చెప్పినట్లు బహుజన ప్రజలను కన్విన్స్ చేయాలి అదేవిధంగా మన్వాదులను కన్ఫ్యూజ్ చేయాలి అనే సిద్ధాంతంతో ఈరోజు నుండి ముందుకెళ్తూ తప్పకుండా రానున్న రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధిస్తామని ఆయన దీమా వ్యక్తం చేశారు.

కన్నం రఘున్న గారి కుటుంబానికి బహుజన్ సమాజ్ పార్టీ మరియు నేను వ్యక్తిగతంగా అండగా ఉంటానని ఆయన చెప్పారు.అదేవిదంగా కవిత కొత్త పార్టీ పేరుతో మరోసారి ఈ బహుజన ప్రజలను మోసం చేయడానికి వస్తుందని దీన్ని బహుజన తిప్పి కొట్టాలని అయన సూచించారు.

ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత బిఎస్పీ సీనియర్ నాయకులు అంకని భాను గారు వ్యవహరించారు..

# ట్రంప్ కార్యక్రమం వద్ద కాల్పులు.. స్పందించిన ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి..

నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విచారకర ఘటనను ఖండిస్తూ ఆయన ట్వీట్ చేసారు."అధ్యక్షుడు ట్రంప్, ప్రథమ మహిళ, ఉపాధ్యక్షుడు క్షేమంగా, ఎలాంటి హాని జరగకుండా బయటపడ్డారని తెలిసి ఊరట చెందాను. వారి భద్రత, శ్రేయస్సు కోసం నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదు. దానిని నిస్సందేహంగా ఖండించాలి" అని పోస్ట్ చేశారు.

**హిల్టన్ హోటల్‌లో అసలేం జరిగింది?**

వాషింగ్టన్ డీసీలోని హిల్టన్ హోటల్‌లో శనివారం రాత్రి వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ వార్షిక విందు జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇతర కీలక ఉన్నతాధికారులు హాజరయ్యారు. అదే సమయంలో హోటల్ వద్ద తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించడంతో తీవ్ర కలకలం రేగింది. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై ట్రంప్ దంపతులతో పాటు ఉన్నతాధికారులను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం విందును రద్దు చేశారు.

ప్రస్తుతం అమెరికా దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై లోతైన విచారణ జరుపుతున్నాయి. ఇది ముందస్తు ప్రణాళికతో జరిగిన దాడినా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.

# శ్రీరామ చరితం..సైకత దైవ దర్శనం

**దర్శించండి..తరించండి**




**కొడిమ్యాల, ఏప్రిల్ 26(చట్టం) :** జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధి దిగువ శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం ప్రక్కన గల గౌడ సంఘంలో శ్రీరామ చరితం - సైకత శిల్ప కళా ఖండాలను రూపొందించడం జరిగింది. ప్రోగ్రామ్ ఆర్గనైజర్స్ కోరుకంటి శిరీష-శ్రీధర్ రావు కరీంనగర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సైకత శిల్పి ఆకునూరు బాలాజీ వరప్రసాద్ చే సృజనాత్మక శ్రీ సీతారామ హనుమాన్ సైకత శిల్ప కళా ఖండాలను(ఇసుక, బంక, రంగులు)రూపొందించడం జరిగింది. వీటి వీక్షణకు గాను ప్రవేశ రుసుము టికెట్ ధర ఒక్కరికి రూ.లు 50 గా నిర్ణయించారు. సైకత దైవ దర్శనానికి చివరి తేదీ మే 15 అని తెలిపారు. హనుమాన్ పెద్ద జయంతి, వేసవి సెలవుల దృశ్యా చిన్నారులు, పెద్దలు అందరూ కలిసి తప్పకుండా సైకత దైవ దర్శనం చేసుకోవాలని కోరారు. ధర్మస్థాపనకు, యువతలో భారతీయ విలువలను పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యం అని నిర్వాహకులు తెలిపారు.

# కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా దళితరత్న అవార్డు అందుకున్న కాశమొల్ల కృష్ణ



**షాబాద్ ఎప్రిల్ 26 (చట్టం) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా ఎప్రిల్ 14న హైద్రాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యకృక్రమంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలు రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులకు దళితరత్న అవార్డులు అందజేశారు. రంగారెడ్డి జిల్లా,షాబాద్ మండలం,బోడంపహడ్ గ్రామానికి చెందిన ప్రముఖ సంఘసేవకులు కాశమొల్ల కృష్ణ దళితరత్న అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఈ అవార్డును ఆదివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.తన సేవలను గుర్తించి మారుమూల గ్రామానికి చెందిన నన్ను ఈ ఆవార్డుకు ఎంపిక చేసిన ప్రతీ ఒక్కరికి కాశమొల్ల కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు యాదయ్య, న్యాయవాదులు సవల్ల సత్యనారాయణ,పి.కృష్ణయ్య, జర్నలిస్టు గిరి, కల్యాణ్ గౌడ్,ధనుంజయ్, సత్యంగౌడ్,శేఖర్, నర్సింలు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# UAE సంచలన నిర్ణయం.. 50% సేవలు AIతోనే

మొదటి పేజీ తరువాయి..


అమలు వంటి ప్రక్రియలను ఒకేసారి నిర్వహించగలదు. వీసాలు, లైసెన్సులు, అనుమతులు వంటి సేవలను వేగంగా పూర్తి చేయడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది.

**ఉద్యోగాలపై క్లారిటీ**

ఈ మార్పులతో ఉద్యోగాలపై ప్రభావం ఉంటుందన్న ఆందోళనలపై యూఏఈ ప్రభుత్వం (ఖూాజు ౹ూ× చీవఒం) స్పష్టతనిచ్చింది. ఉద్యోగాలను తగ్గించడం లక్ష్యం కాదని, ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచి ఏఐతో కలిసి పనిచేసే విధంగా తీర్చిదిద్దుతామని వెల్లడించింది. ఈ నిర్ణయం ప్రపంచ ప్రభుత్వాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

# సిద్ధరాచర్ల జట్టు ఘనవిజయం యువత క్రీడల్లో ముందుండాలి

**మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు**



**నార్పల ఏప్రిల్ 26, (చట్టం) న్యూస్ :** నార్పల మండలంసిద్ధరాచెర్ల గ్రామంలో గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు నిర్వహిస్తున్న సిద్ధరాచెర్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో సిద్ధరాచెర్ల వర్సెస్ గొల్లపల్లి జట్ల మధ్య ఉత్కంఠభరితంగా మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన సిద్ధ రాచర్ల జట్టుకు ట్రోఫీని మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు అందజేశారు. అలాగే రన్నర్స్ జట్టుకు కూడా కప్‌ను అందించి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువతలో ప్రతిభను వెలికితీయడానికి, వారిలో క్రీడాస్ఫూర్తి, ఐక్యతాభావం పెంపొందించడానికి ఇటువంటి ఆటల పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు ఆకర్షితులవ్వాలని సూచించారు. సిద్ధరాచెర్ల గ్రామంలో యువత ఉత్సాహంగా పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించేందుకు తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలోమేనేజర్ వేణుయదవ్ .దొడ్డి నరేష్ గ్రామ పెద్దలు నాగిరెడ్డి. సంజీవరెడ్డి శివయ్య దాస్సయ్య, యువకులు, కాటంరాజు సారధి యాదవ్ అంజి క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్
- సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకున్న జిల్లా కలెక్టర్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 26 ,(చట్టం బ్యూరో) :** జన గణన 2027 లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.

జన గణన 2027 లో భాగంగా ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల 10 వ తేదీ వరకు నిర్వహించనున్న స్వీయ గణన ప్రక్రియను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆదివారం జిల్లా కలెక్టర్ స్వీయ గణన చేసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..

https://se.census.gov.in వెబ్ సైట్ ద్వారా లాగిన్ కావాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియకు కేవలం 5 నిమిషాల సమయం పడుతుందని, వెబ్ సైట్ పూర్తి స్థాయిలో సురక్షితమని స్పష్టం చేశారు. ప్రజల సమాచారం పూర్తి భద్రంగా ఉంటుందని వెల్లడించారు. ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు గుర్తింపు కార్డులు, ఇతర వివరాలు ఇచ్చామని తెలిపారు. జిల్లాలోని ప్రజలు సర్వే కోసం వచ్చే వారికి 34 ప్రశ్నలకు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. స్వీయ గణన లో భాగంగా ప్రజలు ఇచ్చే సమాచారంతో ప్రభుత్వ పథకాలకు అర్హత సాధించడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు.

ఈ నెల 26 వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు స్వీయ గణన జిల్లాలో నిర్వహించనున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్వీయ గణన చేసుకోవాలని పేర్కొన్నారు.

సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, ఇతర ప్రభుత్వ/ ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

జనాభా గణన సంబంధించి 1025 మంది ఎన్యూమరేటర్లు, 173 మంది సూపర్ వైజర్లకు శిక్షణ ఇచ్చామని తెలిపారు.

తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి జన గణన అని, డిజిటల్ విధానంలో చేయనున్నారని వెల్లడించారు.

ఇప్పటి వరకు 1117 హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ గుర్తించామని తెలిపారు.

కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాసాచారి, ఈడీఎం శ్రీనివాస్, ఎస్ ఓ సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

- జనాభా లెక్కల స్వీయ గణన -- 2027..
- తేదీలు: ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు.....
- స్టెప్ బై స్టెప్ విధానం:
- 1 ఈ లింక్ ఓపెన్ చేయండి https://se.census.gov.in
- 2 Self Enumeration (HLO) Login వద్ద తెలంగాణ ఎంపిక చేసి, Captcha ఎంటర్ చేసి Verify & Proceed క్లిక్ చేయండి.
- 3 Welcome పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయండి.
- 4 ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలి. వచ్చిన OTP ఎంటర్ చేసి Verify & Proceed క్లిక్ చేయండి. తరువాత మీకు నచ్చిన భాషను ఎంచుకోండి.




- 5 మీ జిల్లా, పట్టణం/గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయండి.
- 6 మొబైల్ లో Location ON చేసి, మీ ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయండి.
- 7 ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, Preview ద్వారా చెక్ చేసి ాబఎఎఱ చేయండి.
- 8 Submit చేసిన తరువాత ఎ తో ప్రారంభమయ్యే 11 అంకెల SE ID వస్తుంది. దాన్ని స్క్రీన్‌షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచండి.
- 9 మే 11 తరువాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ాజు ×ణ చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారు.
- మన బాధ్యత -- మన సమాచారం
- స్వయంగా నమోదు చేసి సమయాన్ని ఆదా చేసుకుందాం!

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఏప్రిల్ 26 చట్టం ప్రతినిధి :** కన్యక పరమేశ్వరి జయంతి సందర్భంగా ఆగిరిపల్లి గ్రామంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి మాత కన్యకా పరమేశ్వరి జయంతి నిర్వహించారు వాసవి మాత విగ్రహ దాత తొండపు అనిల్ కుమార్ దంపతులచే నూతన విగ్రహం సంప్రోక్షణ చేయబడి, పంచామృతాభిషేకం ఫల రసాభిషేకం చేసిన అనంతరం పురవీధుల గుండా ఊరేగింపుతో వాసవి మాతన పేర్ల సోమేశ్వరరావు అండ్ సన్స్ కళ్యాణ మండపమునకు తీసుకువచ్చి పూజాదికాలు నిర్వహించి లలితా సహస్రనామం ,కన్యకా పరమేశ్వరి అష్టోత్రం, చదివి కుంకుమ పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘంవారు పాల్గొన్నారు. ఇక అమ్మవారి చరిత్ర గురించి క్లుప్తంగా కారణ జన్మురాలు. శక్తి స్వరూపిణి.. కామిత వరదాత. ఆత్మాభిమానానికి, త్యాగనిరతికి నిలువెత్తు నిదర్శనం. రాజరికపు అరాచకత్వాన్ని అహింసాయుతంగా ధిక్కరించిన ధీరవనిత. విశ్వసించిన వారికి మోక్షాన్నిచ్చిన అపర పార్వతి గోదావరి నది ఒడ్డున బ్రహ్మకుండం పవిత్రస్థలి. అక్కడికి సమీపంలోని పెనుగొండ గోదా కన్యకా పరమేశ్వరీ జన్మస్థలం. సుమారు వేయేళ్ల క్రిందట వేంగీ చాళుక్యుల కాలంలో జరిగిన పెను తిరుగుబాటుకు వేదిక పెనుగొండ. ఆనాడు మాఘ శుద్ధ విదియ. గోదావరి ఒడ్డున నగరేశ్వర స్వామి సన్నిధానానికి సమీపంలో 103 అగ్ని కుండాలు మహోజ్వలంగా వెలుగుతున్నాయి. పెనుగొండ నగరమంతా ఉద్విగ్న భరిత వాతావరణం నెలకొంది. ఎదుటివారి అభిప్రాయానికి విలువనివ్వకుండా ఇష్టారాజ్యం సాగించుకోవాలనుకునే అధికార దర్పానికి చరమ గీతం పాడే త్యాగపతాక లాంటి సందర్భం జీవితాంతం కన్యగానే ఉండాలనుకున్న కన్యక అభీష్టానికి వ్యతిరేకంగా విష్ణువర్ధనుడు ఆమెను బలవంతంగా వివాహం చేసుకోవాలనుకున్నాడు. ఒప్పుకోకపోవడంతో పెనుగొండపై యుద్ధం ప్రకటించాడు. తనవల్ల రాజ్యంలో సంక్షోభం రేగడం కన్యకను బాధించింది. ఆత్మత్యాగం చేసుకోవాలనుకుంది. ఆమెకు మద్దతుగా 102 గోత్రాల వైశ్యప్రముఖులు కూడా ఆనాడు ఆత్మబలిదానానికి సిద్ధపడ్డారు. బలిదానానికి ముందుగా కన్యక విశ్వరూపం ప్రదర్శించింది. ఆర్యమహాదేవిగా తనను ప్రకటించుకుంది. గత జన్మలో దేవీ ఆరాధన విశేషంగా చేసిన సమాధి అనే వైశ్యశ్రేష్ఠుడే నేటి జన్మలో కుసుమ శ్రేష్ఠిగా, తన తండ్రిగా జన్మించాడని చెప్పింది. తపోఫలితంగా తనతో పాటు 102 గోత్రాలవారికి మోక్షాన్ని ఇవ్వాలని ఆయన కోరుకున్నందువల్ల ఈ జన్మ వచ్చిందని తెలియచేసింది. దేశభక్తి, సమాజసేవ, నిజాయితీల ప్రాధాన్యాన్ని ప్రబోధించింది. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జన్మదినం వైశాఖశుద్ధ దశమి కాగా, ఆమె ఆత్మార్పణ దినం మాఘశుద్ధ విదియ. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ గ్రామంలో రాజరాజనరేంద్రుడు నిర్మించిన వాసవీ ఆలయం ప్రపంచ ప్రసిద్ధి పొందింది. నగరేశ్వరస్వామి ఆలయంలోనే కన్యక ఆత్మార్పణ చేసిన చోట కన్యకాంబ ఆలయం ఉంది.

# ఎస్ఎఫ్ఐ మోడల్ నీట్ పరీక్షలు -- విజయానికి మొదటి మెట్టు

### ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 26,( చట్టం బ్యూరో) :** ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ నీట్ పరీక్ష ప్రశ్నా పత్రాలను విడుదల చేసిన ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి గారు మరియు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు శనిగారపు రజినీకాంత్ చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వి నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఈ దేశంలో అధ్యయనం పోరాటం నినాదంతో విద్యార్థుల సమస్యల పై సమర శీల పోరాటాలు చేస్తూ సమానమైన విద్య, ఉద్యోగ అవకాశాల కోసం పోరాటాలు నిర్వహించడమే కాకుండా. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ఈ దేశంలో ఈ రాష్ట్రంలో అనేక మోడల్ పరీక్షలు నిర్వహిస్తుంది ఎస్ఎఫ్ఐ . ఈ మోడల్ పరీక్ష విద్యార్థులు తన చదువును పూర్తి చేసుకొని వారు అనుకున్న స్థాయిలో ఉండడం కోసం వారు కోచింగ్ లు తీసుకుంటున్నారు కోచింగ్ తీసుకున్న విద్యార్థులు భవిష్యత్తులో రాసే పోటీ పరీక్షలలో ఎలాంటి భయాందోళన లేకుండా వారిలోని మనోధైర్యాన్ని నింపడానికి ఈ మోడల్ నీట్ ఉపయోగపడుతుంది. ఈనెల 26 నుండి 28 వరకు జరిగే మోడల్ నీట్ విద్యార్థులు ఉపయోగించుకోవాలని వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని వాళ్ల తల్లిదండ్రులు కలలు నెరవేర్చాలని వారు అన్నారు భవిష్యత్తులో విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ విద్యార్థుల్లోని మనో ధైర్యాన్ని నింపడానికి ఇలాంటి ఎన్నో పరీక్షలు నిర్వహిస్తామని విద్యార్థులు పాల్గొని వారిలోని భయాన్ని తొలగించుకోవాలని వారు తెలియజేశారు. ఫైనల్ పరీక్ష మధ్యాహ్నం ఉంటుంది కావున విద్యార్థులు ఆ సమయానికి అనుకూలంగా ముందుగానే ప్రిపేర్ ఉండాలని అన్నారు. ఈ ప్రశ్న పత్రాల విడుదలలో పాల్గొన్న డాక్టర్ వి నరేందర్ రెడ్డి గారికి మరియు ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీకి అభినందనలు తెలియజేశారు.



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ ఈ దేశం లో విద్యార్థుల సమస్యల పైన, నిరంతరం అనేక పోరాటాలు చేస్తూ అనేక విజయాలు సాధిస్తుంది. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా చుక్క రామయ్య గారి ఆధ్వర్యంలో గత 20సం.. రాలుగా ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. కావున దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాంపెల్లి అరవింద్ ,గజ్జల శ్రీకాంత్ మరియు జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్ జిల్లా కమిటీ సభ్యులు గన్నారపు రాకేష్.బెజ్జారపు సన్నిత్ కుమార్ పాల్గొన్నారు..

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు

### హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 26 ,(చట్టం బ్యూరో) :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై శ్రీ వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, సీపీఓ శ్రీనివాసాచారి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి స్వప్న తదితరులు పాల్గొన్నారు.






# నేత్ర దాత చేపూరి రాజమ్మ సంస్మరణ సభ



**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 26 ,(చట్టం న్యూస్) :** నేత్ర, అవయవ, దేహ దానం మానవ జన్మ కు మహా పుణ్య కార్యం బోయినపల్లి మండలం, తడగొండ నివాసి చేపూరి రాజమ్మ గారు అనారోగ్యంతో15-4-26 న మరణించగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేసారు నేత్ర దాత చేపూరి రాజమ్మ సంస్మరణ సభ ను ఈ రోజు వారి స్వగ్రామం సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలం, తడగొండ లో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి నిర్వహించి, రాజమ్మ కు ఘనంగా నివాళులు అర్పించి వచ్చిన బందు మిత్రులకు గ్రామస్థులకు నేత్ర, అవయవ, దేహ దానాలపై అవగాహనా కల్పిస్తూ, కోట్ల రూపాయలు పెట్టిన దొరకని మానవ సంజీవినులైన నేత్ర అవయవలు,మనం మరణించినాకె దానం చేయడం ద్వారా మనం జీవించినట్లేనని, ఇది పుణ్య కార్యమని ప్రతి ఒక్కరు అవగాహనా పొందిచేయాలి అని తెలిపారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు పాల్గొని అభినందనలు తెల్పిన ప్రజా ప్రతినిధులుచేపూరి మహిపాల్, సింగరేణి విశ్రాంత జనరల్ మేనేజర్ రాములు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు కోడలు చేపూరి దేవేందర్ లక్ష్మి ప్రసన్న, రవీందర్ అరుణ, కూతురు అల్లుడు శోభ ఆనంద్ రెడ్డి మరియు మనుమలు మనుమరా0డ్లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ప్రచార కార్యదర్శి వాసు,గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్, ప్రతినిధులు బర్ల రవీందర్,యం. కనకయ్య,యం. సత్యం,కయ్యం మల్లయ్య, బిరుదు రాజన్న,మాజీ సర్పంచ్ చిందం రమేష్,చేపూరి మహిపాల్ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.


# పెళ్లి వేడుకలలో విషాదం బావిలో మునిగి బాలుడు మృతి





**వెల్గటూర్ ఏప్రిల్ 26 (చట్టం):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోతునూరు గ్రామంలో వివాహ వేడుకలకు వచ్చి సరదాగా ఈతకు వెళ్ళినా బాలుడు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. బీరుసాని గ్రామానికి చెందిన కాంపల్లి రితేష్ (13) సంవత్సరాలు తన మిత్రులతో కలిసి స్థానిక వ్యవసాయ బావిలోకి దిగాడు ఈత రాకపోవడంతో రితేష్ మునిగి మృతి చెందాడు ఏడో తరగతి చదువుతున్న బాలుడు మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెట్రోల్ నిల్వలపై మంత్రి సారధి సమీక్ష



సోషల్ మీడియాలో పెట్రోల్, డీజిల్ కొరత అనే వార్తలను నమ్మిన ప్రజలు భయాందోళనకు గురై, ముందస్తుగా అవసరానికి మించి కొనుగోళ్లు చేస్తున్న పరిస్థితులు, కొన్ని బంకులు నిల్వలు లేక మూతవేసిన పరిస్థితులపై రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు ఉన్నతస్థాయి అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఏలూరుజిల్లా కలెక్టర్, జిల్లా ఎమ్మెల్యేలు, పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత జిల్లాస్థాయి అధికారులతో కాల్ కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. జిల్లాలో సాధారణ వినియోగానికి మించి 15శాతం సరఫరా చేసే పరిస్థితి ఉందని, ప్రజలు ఎవరూ భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అధికారులు మంత్రికి వివరించారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నిల్వలు ఉండి కూడా కృత్రిమ కొరత సృష్టించాలని ఎవరైనా ప్రయత్నించి నో స్టాక్ బోర్డులు పెడితే అలాంటి బంకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని, అధికారులంతా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.

# దేవాలయంకు మ్యాట్ అందజేత



**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 26,( చట్టం న్యూస్) :** బోయినపల్లి మండలం తడగొండ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం కళ్యాణం మహోత్సవం పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం వెంకటేశ్వర స్వామేలు, హనుమాన్ స్వాములు లకు దేవస్థానం వద్ద మ్యాట్ అందజేసిన ముదాం శ్రీనివాస్. స్వామివారి కృపా కటాక్షాలు శ్రీనివాసుకు ఎల్లవేళలా ఉండాలని స్వాములు కోరుకున్నారు.

# 3 రోజుల్లో కీళ్ల నొప్పులు తగ్గే అద్భుత చిట్కాలు ఇవే, ఇక నుంచి బాధపడనక్కర్లేదు!



ప్రస్తుతం చాలా మంది కీళ్ల నొప్పుల సమస్యలతో బాధపడుతున్నారు. అయితే ఇలాంటి సమస్యలతో బాధపడేవారు ఆయుర్వేద నిపుణులు సూచించి పలు చిట్కాలు పాటిస్తే మంచి ఫలితాలు పొందుతారు.

పెరుగుతున్న వయస్సు కారణంగా చాలా మందిలో కీళ్ల నొప్పులు వస్తున్నాయి. ఈ సమస్యనే మరికొందరు ఆర్థరైటిస్ అని పిలుస్తారు. అయితే భరింలేని కీళ్ల నొప్పులతో బాధపడుతున్నవారు తప్పకుండా పలు రకాల జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. దీని కారణంగా నడవడంలో కూడా సమస్యలు వస్తున్నాయి. దీని ప్రభావం కొంత మందిలో చర్మం, కళ్ళు, ఊపిరితిత్తులు, గుండె, రక్త నాళాలులో సమస్యలు కూడా వస్తున్నాయి. కాబట్టి ఈ వ్యాధితో బాధపడేవారు తప్పకుండా పలు నివారణలు పాటించాల్సి ఉంటుంది. ఆర్థరైటిస్ సమస్యను సకాలంలో తగ్గించడానికి చాలా రకాల చిట్కాలున్నాయి. వాటిని కూడా వినియోగించాల్సి ఉంటుంది.

**జీవనశైలిలో ఈ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది:**

**రెగ్యులర్ వ్యాయామం:**

శరీరానికి శారీరక శ్రమ చాలా ముఖ్యం. అయితే ప్రస్తుతం చాలా మందిలో ఎలాంటి శ్రమ లేకపోవడం వల్ల చాలా రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. అంతేకాకుండా కీళ్లలో రక్త ప్రసర తగ్గి కీళ్ల నొప్పులు కూడా వస్తున్నాయి. కాబట్టి ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి తప్పకుండా వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది.

**ఊబకాయం:**

శరీర బరువు అతిగా పెరగడం కారణంగా కూడా కీళ్ల నొప్పులు వస్తూ ఉంటాయి. మోకాళ్లపై శరీర బరువు ఒత్తిడి పడడం వల్ల తీవ్ర నొప్పులు వస్తున్నాయి. అయితే ఇలాంటి సమస్యలతో బాధపడేవారు తప్పకుండా శరీర బరువును నియంత్రించాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఆర్థరైటిస్ నొప్పులు అతిగా ఉంటే తప్పకుండా వైద్యులను సంప్రదించాల్సి ఉంటుంది.

# 9 మార్గాలతో దంత సమస్యలకు చెక్



దంతాలు శరంలో ఓ భాగం. వీటి వల్లే మనం సరిగ్గా ఆహారాలను నమల గలుగుతాము, ఆస్వాదించగలుగుతాము. దంతాలు లేకపోతే చాలా కష్టం..అయితే వివిధ రకాల ఆహారాలు తీసుకోవడం వల్ల చాలా మందిలో దంతాలు బలహీనంగా మారుతున్నాయి. అంతేకాకుండా దంతాలు పసుపు రంగులోకి మారుతాయి. దీంతో పాటు కుహరం సమస్యలు కూడా వస్తున్నాయి. ఈ సమస్యలే చిగుళ్ళ నుంచి రక్తస్రావానికి దారి తీస్తుంది. కాబట్టి దంతాలను సంరక్షించుకోవడం చాలా మంచిది. లేకపోతే తీవ్ర సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి. కాబట్టి దంతాలను రక్షించుకోవడానికి మనం ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుసుకుందాం.

**దంతాలను శుభ్రంగా ఉంచుకోవడానికి మార్గాలు:**

1. దంతాలను శుభ్రంగా శుభ్రంగా ఉంచుకోవడానికి..ప్రతిరోజూ కనీసం 2 సార్లు బ్రష్ చేయాలి. ఉదయం లేచిన తర్వాత ఒక సరి, నిద్రపోయే ముందు తప్పకుండా దంతాలను శుభ్రం చేసుకోవడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.
2. చాలా మంది ఏళ్ల తరబడి ఒకటే టూత్ బ్రష్‌ని వినియోగిస్తున్నారు. అయితే 2 నుంచి 3 నెలలకు ఒక సారి మార్చాలని నిపుణులు చెబుతున్నారు.
3. ఎలాంటి ఆహారాలు తిన్నా తప్పకుండా మౌత్ వాష్ చేసుకోవడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. లేకపోతే తీవ్ర దంతాల సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి.
4. నోటి దుర్వాసనతో బాధపడేవారు లవంగం, యాలకులు లేదా సోపును మౌత్ ఫ్రెషనర్‌గా వినియోగించడం చాలా మంచిది.
5. ఆహార పీచులు దంతాల మధ్య చిక్కుకున్నప్పుడు, వేపతో చేసిన సహజ టూత్‌పిక్‌ని ఉపయోగించండి.
6. కొన్నిసార్లు దంతాల మురికి టూత్‌పిక్‌తో శుభ్రం చేస్తారు. ఇలా చేయడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.
7. నెలకోసారి మీ దంతాలను మంచి దంతవైద్యునితో పరీక్షించుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా శుభ్రం చేయించుకోవాల్సి ఉంటుంది.
8. చల్లగా లేదా వేడి వస్తువులను తినడం మంచిది కాదని నిపుణులు తెలుపుతున్నారు.
9. శీతల పానీయాలు లేదా సోడా కూడా దంతాలకు చాలా హాని కలిగిస్తుందని కాబట్టి వీటిని అతిగా తాగకపోవడం చాలా మంచిది.

# అధిక బరువు సమస్యగా ఉందా



ఇటీవలి కాలంలో స్థూలకాయం ప్రధాన సమస్యగా మారిపోయింది. ఈ క్రమంలో బరువు తగ్గించేందుకు వివిధ రకాల ప్రయత్నాలు చేసి విఫలమౌతున్నారు. కొంతమంది వ్యాయామం చేస్తుంటే మరికొందరు డైట్ తగ్గించడం చేస్తున్నారు. అయితే కొన్ని సూచనలు పాటిస్తూ కొన్ని రకాల ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే బరువు తగ్గించడం పెద్ద సమస్యే కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు..

వైట్ రైస్ బరువు తగ్గించాలంటే వైట్ రైస్ సాధ్యమైనంతవరకూ తగ్గించేయాలి. రోజూ అదే పనిగా అన్నం తింటుంటే బరువు విపరీతంగా పెరుగుతారు. వైట్ బ్రెడ్ చాలామందికి బ్రేక్ ఫాస్ట్‌లో వైట్ బ్రెడ్ తినడం అలవాటు. ఇష్టంగా తింటుంటారు. కానీ ఇది ఏ మాత్రం మంచి అలవాటు కాదు. అధిక బరువు సమస్యకు ఇదే ప్రధాన కారణం. స్థూలకాయాన్ని మరింత పెంచుతుంది. ఆయిలీ ఫుడ్స్ మీరు నిజంగా బరువు తగ్గించుకోవాలనుకుంటే..ఇవాళ్టి నుంచే ఆయిలీ ఫుడ్స్‌కు దూరంగా ఉండండి. ముఖ్యంగా కచౌరీ, సమోసా, పూరీ వంటి పదార్థాలు మానేయాలి. పాల ఉత్పత్తులు బరువు తగ్గించుకోవాలనుకుంటే తక్షణం పాల ఉత్పత్తులైన పాలు, పెరుగు, పన్నీర్, ఛీజ్ వంటివి తగిన మోతాదులోనే తీసుకోవాలి. ఐస్ క్రీమ్స్ ఐస్ క్రీమ్స్ అంటే ఇష్టం లేనివారుండరు. దాదాపు అందరూ ఇష్టపడతారు. కొంతమందైతే రాత్రి నిద్రించే ముందు తప్పనిసరిగా ఐస్ క్రీమ్ తీసుకుంటారు. ఈ అలవాటు మానుకోకపోతే స్థూలకాయం నియంత్రణ సాధ్యం కాదు.



# కంటి కింద నల్లటి వలయాలు 3 వారాల్లో మాయం


కళ్లు మనిషికి గుర్తింపునిస్తాయి. అవే కళ్లు అందాన్ని ఇనుమడిస్తాయి. అందుకే ఆ కళ్లు ఎప్పుడు ఆకర్షణీయంగా, మెరుస్తూ ఉండాలని కోరుకుంటారు. అదే సమయంలో కళ్ల కింద ఏర్పడే నల్లటి మచ్చలు లేదా డార్క్ సర్కిల్స్ మొత్తం కంటి అందాన్నే పాడు చేసేస్తుంటాయి. కంటి కింద నల్లటి వలయాలు ఏర్పడటం ఇటీవలి కాలంగా చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య. కళ్లు ఎంత అందంగా ఉన్నా..కంటి కింద డార్క్ సర్కిల్స్ ఉంటే మొత్తం అందాన్ని నాశనం చేస్తాయి. అయితే బాదం ఆయిల్ మాస్క్‌తో ఈ సమస్య నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చు. బాదం ఆయిల్ మాస్క్ అప్లై చేస్తే కంటి కింద ఏర్పడే డార్క్ సర్కిల్స్ నుంచి విముక్తి పొందవచ్చు. ఇది ఎలా పనిచేస్తుంది, ఎలా చేయాలనే వివరాలు మీ కోసం..

**బాదం ఆయిల్ మాస్క్ తయారీకు కావల్సిన వస్తువులు**

**ఒక స్పూన్ బాదం నూనె, అర స్పూన్ నిమ్మరసం**

**బాదం ఆయిల్ మాస్క్ ఎలా తయారు చేయాలి**

బాదం ఆయిల్ మాస్క్ తయారుచేసేందుకు ముందుగా చిన్న గిన్నె తీసుకుని అందులో ఒక స్పూన్ బాదం ఆయిల్,



అర స్పూన్ నిమ్మరసం వేయాలి. ఈ రెండింటినీ బాగా కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. అంతే మీకు కావల్సిన బాదం ఆయిల్ మాస్క్ తయారైనట్టే.

**బాదం ఆయిల్ మాస్క్ ఎలా అప్లై చేయాలి**

బాదం ఆయిల్ ఐ మాస్క్ అప్లే చేసేముందు ముఖాన్ని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఆ తరువాత ఈ మిశ్రమాన్ని కంటి కింద బాగా అప్లై చేయాలి. కాస్సేపు అలా ఉంచేయాలి. అనంతరం కాటన్ లేదా నీళ్లతో శుభం చేసుకోవాలి. వారానికి కనీసం రెండుసార్లు ఇలా చేస్తే మంచి ఫలితాలుంటాయి.



# మందార పువ్వుతో తెల్ల జుట్టు నల్లగా

ప్రస్తుతం చాలా మంది జుట్టు ఒత్తుగా, దృఢంగా చేసుకోవాడినికి మార్కెట్‌లో లభించే రసాయానాలతో కూడిన ప్రోడక్ట్స్ వినియోగిస్తున్నారు. అయితే వీటిని వినియోగించడం వల్ల ఫలితాలు పొందిన కొంత కాలం వరకే ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఈ సమస్యల నుంచి సులభంగా ఉపశమనం పొందడానికి మందార పువ్వు ప్రభావవంతంగా సహాయపడుతుంది. ఆయుర్వేదంలో ఎర్ర మందార పువ్వుకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. దీని వల్ల జుట్టు మెరవడమేకాకుండా తెల్ల జుట్టు నల్లగా మారుతుంది. మందార పువ్వును పొడి జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టుకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం..

**మందార పువ్వులో ఉండే గుణాలు:**

మందార పువ్వులో చాలా పోషకాలు ఉంటాయి. ఇందులో అమైనో ఆమ్లాలు, విటమిన్ సి, యాంటీమైక్రోబయల్ వంటి పోషకాలు లభిస్తాయి. జుట్టుకు దీన్ని అప్లై చేయడం వల్ల వెంట్రుకలకు అన్ని రకాల మూలకాలు లభిస్తాయి. అంతేకాకుండా దీనిని టీగా చేసుకుని తాగితే చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయి. కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఈ టీని తాగాలి. అంతేకాకుండా ఈ టీని జుట్టు కూడా అప్లై చేయడం వల్ల కూడా చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయి.

**మందార పువ్వుల హెయిర్ మాస్క్ తయారీ విధానం:**

మందార పువ్వుల హెయిర్ మాస్క్ తయారీ చేయడానికి ముందుగా మందార పువ్వు పొడిని తీసుకుని అందులో రోజ్ వాటర్, కొబ్బరి నూనెను వేసి మిక్స్ చేసి జుట్టు అప్లై చేయాల్సి ఉంటుంది. ఇలా క్రమం తప్పకుండా జుట్టుకు అప్లై చేయడం వల్ల చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయి. అంతేకాకుండా తెల్ల జుట్టు నల్లగా మారుతుంది.

**పొడి జుట్టు మెరిసేలా కనిపించేందుకు ఇలా చేయండి:**

చాలా మందిలో పొడి జుట్టు కారణంగా వెంట్రుకలు నిర్జీవంగా మారుతున్నాయి. అయితే ఇలాంటి చిన్న చిన్న సమస్యలతో బాధపడేవారు తప్పకుండా జుట్టుకు పైన పేర్కొన్న మిశ్రమాన్ని కూడా వినియోగించవచ్చు. అంతేకాకుండా మందార పువ్వులను పేస్ట్‌లో అలోవెరా జెల్ కలపడం వల్ల రెట్టింపు ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు తెలుపుతున్నారు. అయితే ఇందులో ఉండే గుణాలు తెల్ల జుట్టు సమస్యల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తాయి.



# ఈ ఆకుల రసంతో గ్లోయింగ్ స్కిన్ 5 రోజుల్లో మీ సొంతం!

అందమైన ముఖం పొందడానికి, చర్మంపై మెరుపు రావడానికి చాలా మంది మార్కెట్‌లో లభించే చాలా రకాల ప్రోడక్ట్స్ వినియోగిస్తున్నారు. అయితే వీటిని వినియోగించడం వల్ల ఫలితాలు పొందిన స్వల్పకాలం మాత్రమే ఉంటుంది. కాబట్టి దీర్ఘకాలి ఫలితాల కోసం తప్పకుండా ఆయుర్వేద నిపుణులు సూచించి పలు చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. అయితే ఈ చిట్కాలను పాటిండం వల్ల చర్మ సమస్యలు కూడా దూరమవుతాయని నిపుణులు తెలుపుతున్నారు. అంతేకాకుండా బొప్పాయి ఆకులతో తయారు చేసిన మిశ్రమాన్ని వినియోగించడం వల్ల మంచి ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**బొప్పాయి ఆకులు వల్ల కలిగే ప్రయోజనాలు:**

ఓన్లీ మై హెల్త్ పేర్కొన్న వివరాల ప్రకారం..బొప్పాయి ఆకులు చర్మానికి చాలా మేలు చేస్తాయి. వీటిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, కాల్షియం, సోడియం, మెగ్నీషియం మొదలైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి అన్ని రకాల చర్మ సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. బొప్పాయి ఆకులను ముఖానికి ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం..

మొదటి పద్ధతి:ముందుగా బొప్పాయి ఆకులను తీసుకోవాలి. ఆ ఆకులను శుభ్రంగా కడగాలి. వాటిని ఫైన్‌గా మిశ్రమంలా చేసుకోవాలి. ఇలా తయారైన జ్యూస్‌ని వడపోసి తాగవచ్చు.

**చర్మానికి బొప్పాయి ఆకుల వల్ల కలిగే ప్రయోజనాలు:**

బొప్పాయి ఆకుల్లో ఉండే ఎంజైమ్‌లు చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా చర్మాన్ని మెరుగుపరుస్తుంది. చర్మంలోని మూసుకుపోయిన రంధ్రాలను తెరిపించేందుకు సహాయపడుతుంది. చర్మంపై మొటిమలను తగ్గించడానికి కూడా బొప్పాయి మిశ్రమం సహాయపడుతుంది. ఇందులో ఉండే గుణాలు ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించడానికి కూడా దూరమవుతాయి.

# నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నారా?

నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నవారు తప్పకుండా పలు రకాల జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఆరోగ్య నిపుణులు సూచించి ఈ కింది చిట్కాలను పాటించాల్సి ఉంటుంది..

ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి మంచి నిద్ర కూడా చాలా అవసరం. అందుకే చాలా మంది వైద్య నిపుణులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి 7 నుంచి 8 గంటలు నిద్రపోవాలని సూచిస్తారు. అయితే నిద్ర పట్టని చాలా మంది మార్కెట్‌లో లభించే చాలా రకాల ఔషధాలను తీసుకుంటున్నారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్‌లో చాలా రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలున్నాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. అయితే సులభంగా నిద్ర పట్టడానికి ఈ ఇంటి చిట్కాలు పాటించాల్సి ఉంటుంది. వాటిని



పాటించడం వల్ల సులభంగా ఆరోగ్యమైన నిద్ర పొందుతారు.

**స్మార్ట్ ఫోన్ వినియోగించడం మానుకోండి:**

చాలా మంది ప్రజలు పడుకున్న తర్వాత అరగంట పాటు ఫోన్‌ని ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇలా చేయడం వల్ల మెలటోనిన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. మెలటోనిన్ అనే హార్మోన్ నిద్రలేమి సమస్యలకు దారి తీసే అవకాశాలున్నాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. మీరు పడుకునే ముందు ఫోన్ నుంచి దూరంగా ఉంటే చాలా మంచిది.

**పడుకునే ముందు ముఖం కడుక్కోవాలి:**

రోజూ నిద్రపోయే ముందు చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల చాలా రిలాక్స్ అవుతారు. ఆ తర్వాత పడుకుంటే వెంటనే నిద్ర పట్టే అవకాశాలున్నాయి. నిజానికి మన ముఖంపై 40 కంటే ఎక్కువ కండరాలు ఉంటాయి. ఇవి మన శరీరంలోని ఇతర భాగాలకు సంకేతాలను పంపుతాయి. ముఖం రిలాక్స్‌గా ఉంటే శరీరం కూడా రిలాక్స్‌గా ఉంటుంది.

**ఆలోచించవద్దు:**

పడుకున్న తర్వాత చాలా సార్లు మన మనస్సులో రకరకాల ఆలోచనలు రావడం మొదలవుతాయి. మీరు రోజంతా ఏమి చేసారు, రేపు ఉదయం నిద్రలేవగానే ఏమి చేస్తారని ఆలోచిస్తారు. ఇలా ఆలోచించడం మానుకుంటే చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

**శ్వాస వ్యాయామం:**

శ్వాస వ్యాయామం చేయడం వల్ల కూడా మెదడుకు రక్త ప్రసరణ పెరుగుతుంది. దీని కారణంగా ఆక్సిజన్ స్థాయి కూడా పెరుగి.. ఒత్తిడి ఇతర అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దీంతో మీరు సులభంగా నిద్రపోతారు. కాబట్టి నిద్రలేమి సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఇలాంటి వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది.

చట్టం సాహితీ లోకం 95814 19999

## మేధస్సు

**"మానవత్వం మేధస్సు = ప్రతిభ "**


-మానవత్వానికి మేధస్సును జోడించే ప్రతిభ నేటి యువతకు అవశ్యం,
-మార్కుల ఖిల్లా కాదు,విలువల శిల్పాలు కావాలి,
-మంచిని మరువని, ప్రాపంచిక దృష్టి సారించే, ధీరులు స్త్రీ పురుషులు రావాలి,
-దండల కోసం కొండల దగ్గర చిత్రాలు గీసే కుహన అక్షరం చిత్రాకారులు మాకొద్దు,
-దోషాలు చేస్తే దండన, కేశ ఖండనం ఉమ్మడి చర్యలు చేపట్టే కుంచె కావాలి,
-ఎదుటివారి మనుగడ, ఉనికిని ఉలితో దెబ్బ తీసే కుహన మేధస్సు వద్దు,
-వంచన తలపెట్టక ఎదుటివారి పంచన తలదాచుకోవాలి,
-ఇరుగు వానికి తరుగు లేని సేవలు అపకారం చేయని,మేదస్సు కావాలి,
-సాంకేతికత,యాంత్రీకరణ,ఆధునీకరణ, నవీనీకరణ పేరిట నిరుద్యోగి పొట్ట కొట్టవద్దు,
-ఆస్తి అప్పుల పట్టీలో మానవ వనరులను తరగని, అరగనివిగా, ఆవిరి కానివిగా మేధస్సును జాతికి అందించు, వినియోగించు,
-ఇరుగు,పొరుగు వారి సుభాషితాలు,నీ ప్రవృత్తికి ప్రతిబింబాలు.
-మరణం రణంలో వారు ఆభరణాలు, భరణం ఆశించరు,
-అందరూ అన్యోన్యముగా,కలసి, మెలిసి మనుషులుగా బ్రతకాలి, అందులో పేద,పెద్ద లేకుండా నేను ఉండాలి,
-చీకట్లు, ఇక్కట్లు ఎదుర్కొనే బారికేడ్లు, బ్లేడ్స్ మేధస్సు వద్దు,
-గులాబీ ముళ్లల్లో గులాబీల కోసం, ముళ్ళ పొదల్లో మల్లెలులా మంచిని త్రుశీచుదాం.. పైసా కోసం గుర్రపురేసు, -కోడి పందేలు, జూదాలు, క్లబ్స్, పబ్లు మంచిని,కథను కంచికి కంచెకు కుంచెలతో చేర్చలేం,
-తరాజులో సమానీకృతం లేని వ్యాపార మార్కెటింగ్ దృక్పథం మంచిది కాదు,
-సంపూర్ణ వ్యక్తిత్వానికి తురాయి, కిరాయి, పరాయి,నాపరాయి, సున్నపురాయి ప్రాతిపదిక కాదు,
-సుఖ సంతోషాలు, వికాసం,ఆవిరి కాకుండా, చూడాలి,
-ఆకలి ప్రేగులు, నాడీ జీర్ణ వ్యవస్థకు ఊతమిచ్చే,ప్రేగుబంధమంచిగా ఉండాలి.
-మానవత్వం పై కత్తులు తో,దాడి చేయరాదు,
-హృదయముకు భాష, వ్యాకరణం,మనసుకు శ్వాస తీయాలి అక్షరానికి గాయం తగల రాదు,
-నా మనసు నాకు మార్గం కావాలి,నా కాళ్ళపై నేను నిలబడాలి,మనషుల రూపంలో ముసుగులో రాక్షసులు కారాదు సోదరా..
కుహన మేధస్సు వద్దు ,క్షీర మనసు ముద్దు,
-సంకుచితాలు లేని,సమతుల్య సంతులిత, సంతుష్టత మానవ మేధస్సును మంచి మానవవనరులుగా మారుస్తాయని ఆశిద్దాం..

-చందు ఆంజనేయులు,
విశ్రాంత ప్రాచార్యులు,
సామాజిక సేవకులు రంగస్థల నటులు,
ప్రేరణాత్మక ఉపన్యాసకులు..



చట్టం సాహితీ లోకం 95814 19999

## హిందూ ధర్మం సార్వజనీన విశ్వ శ్రేయోభిలాష సనాతన ధర్మం



తమిళ కవిరాజు కన్నదాసన్ మాటల్లో
1.భగవంతుడు లేదని చెప్పినా, మత ద్రోహిగా పరిగణించని ధర్మం!
2.రోజుకు,వారానికి, నెలకు ఇన్ని సార్లు తప్పనిసరిగా గుడికి వెళ్ళి తీరాలనే నిబంధనలు పెట్టని ధర్మం!
3.జీవిత కాలంలో కాశికో లేక రామేశ్వరానికో తప్పని సరిగా ఒక్కసారి వెళ్ళే తీరాలనే నిబంధనలు పెట్టని ధర్మం!
4.హిందూ మత గ్రంథాల ప్రకా రమే జీవనాన్ని కొనసాగించా లనే నిబంధనలుపెట్టనిధర్మం!
5.హిందూ మతానికి ప్రత్యేక మైనమతపెద్దఎవరూఉండరు
6.సన్యాసులు, స్వామీజీలు, మఠాధిపతులు తప్పులు చేసి నా, నిలదీసి, ప్రశ్నించే ధర్మం!
7.వృక్షాలు,రాళ్ళూ-రప్పలూ
నీరు (గంగ) గాలి, వానరాలు (కోతులు)కుక్కలు (భైరవుడు)
పందులు (వరాహం) నువ్వూ
నేనూ చక్షు గోచరమైనవన్నీ
కూడా దైవ స్వరూపాలే!
8.. చతుర్వేదాలు,నాలుగు ఉపవేదాలు,2 ఇతిహా సాలు, 18 పురాణాలు,18ఉప పురాణాలు,6శాస్త్రాలు,18స్మృతులతో 1200 వందలకు పైగా ధార్మిక గ్రంథాలు గలసువిశాల ధర్మం, హిందూధర్మం.!
హిందూ తత్వం సర్వ మానవ సౌభ్రాతృత్వం, సర్వ మానవ సమానత్వం,సాంస్కృతిక సాంప్రదాయ దర్పణం!
ప్రకృతి ఆరాధన ఆయుర్వేద భూగోళ ఖగోళ భక్తి, జ్ఞాన వైరాగ్య,తత్వ,ముక్తి,మోక్ష వేదాంత, వనరుల నిలయం!
ఎవ్వరినీ బలవంతంగామతం మార్పించే ప్రయత్నం చేయని ధర్మం హిందూధర్మం!
అందుకే ఆ ధర్మానికి నేను దాసోహం! కట్టు బానిసను!
సర్వేజనా సుఖినోభవంతు!

డాక్టర్ ప్రాత రాజశేఖర్, ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు, చోడవరం.

చట్టం సాహితీ లోకం 95814 19999

## ప్రేమకత్తి :




అంగడి బ్రతుకు
కత్తి వనరుల
బదులు కవి
కలమేత్తుచుండగా
ఇనుము చెంత
కలం గెల్చునా?
మనసు మెచ్చునా?
మానవజాతి
కత్తినోదలలేదు..?
కత్తులుండు
వారి హృదయంబులందు!
విషములుండు
వారి హృదయ గదులందు!
"కత్తులు ఓల్లో దాచుకొని
నిప్పులు గుండెల్లో
రాజేసుకొని"
ప్రేమలెట్లు కురిపిస్తారు?
ప్రేమ వట్టిది కాబోలు!
లేకున్న ప్రేమాలున్నచోట
కత్తులేందుకు?
ఆయుదాలేందుకు?
ఆయుధ పూజలేందుకు?
ప్రేమ స్వభావం
లేనప్పుడు
పైకి వ్యక్తి
పూజలెందుకు?
పెదవుల పొగడ్తలెందుకు?
చెక్కరా
మాటలెందుకు?
మాటలగారదెందుకు?
తేనెలోలుకు
వసలేందుకు?
పసలేని ప్రేమ
నమ్మకద్రోహం
తలపెట్టుటకే కదా!
కొందరి దగ్గర
మరణాయుధాలేందుకు
వారి క్రోధములు
చల్లరానందుకా?
కపట ప్రేమలు
లోపల దాగి
ఉన్నందుకా?
వారి ఆయుధాలు
అదును కోసం
ఎదురుచూస్తున్నాయా?
అలా అయితే
పెదాలపై
తేనెలేలా
పూసుకుంటారు
మానవ వనరులో
ప్రేమ,కత్తి
రెండు విమాడాలేవు
ఏదో
ఒక్కటే
నిజమై ఉండాలి?
ప్రేమలా,?
కత్తులా?
పైఎత్తులా?
ఏది నిజం?
మానవ"ఇజం" ఏది?
కత్తి కన్నా
కలం మిన్న
నిజమేగా
కత్తి ఓడునా?
కలమే గెలిచినా?
కత్తులున్న చోట
చచ్చేది
ప్రాణాముందును
ప్రేమలున్న చోట
బ్రతికేడి
జీవాములుందును!
"కలమున్న "
చోట
విజ్ఞాన వికాసముండును
అదే గెలుచును..
కత్తిఓడును
ప్రేమ వాడదు
ఎప్పటికైనా
" కలమే" గెలుచును
ప్రేమే నిలబడును!

డా: కందుల సుధాకర్
తెలంగాణ కేసరి,
సోషల్ రి ఫార్మర్,
సేవారత్న
స్వర్ణ నంది అవార్డు గ్రహీత,
మానవ విలువల
సందేశకుడు
ఖమ్మం జిల్లా 9390708322.

చట్టం సాహితీ లోకం 95814 19999

## తాత్విక చింతన!




ఈ ప్రపంచానికి నేను ఎలా వచ్చాను?
ఈ ప్రపంచం నుంచి నేనెటు పోతాను?
అసలు నా శాశ్వతస్థానం ఎక్కడుంది?
ఇలా ప్రశ్నించుకోవడమే తాత్వికత?

జన్మం ఎందుకు? జీవితం ఏది?
అనే ఈ అన్వేషణకు అవధి లేదు
ఒక్క నిజం దొరుకుతుందేమోనని
ప్రతి ఊపిరిలో ఊహకందని ప్రశ్నలు!

కాలగమనంలో నిరంతరం సాగుతూ
మనం మన జీవితపయనం సాగిస్తాం!
ఈ జడప్రకృతిలో శాశ్వత పదార్థమనేది
ఆత్మ తప్ప వేరే లేదని తెలుసుకుంటాం!

ఈ తాత్వికచింతనే మనిషికి అవసరం
ప్రశ్నలతోనే అసలు ప్రయత్నం మొదలు
సుఖం దుఃఖం రెండూ కలిసే ఉంటాయి
వీటి అనుభవాలు పొందడమే జీవితం!

దేహం, మనసు, ఆత్మల కలయికయే
ఈ మానవదేహమని గ్రహించగలగాలి!
తాత్విక చింతనంటే అంతరంగ స్పర్శతో
ఆత్మసాక్షాత్కారాన్ని పొందగలగడం!!

మాయాతత్వాన్ని గ్రహించగలగడం
ఆత్మతత్వాన్ని తెలుసుకోగలగడం
ధ్యానం, యోగ సాధనలు చేయడం
గురువు ద్వారా సత్యాన్ని గ్రహించడం

ఈ.వి.వి.ఎస్. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ



చట్టం సాహితీ లోకం 95814 19999

## క్షణికమే



మృత్యువు వేటాడే
ఈ ప్రపంచంలో
విచారానికి లొంగిపోయే
సందేహాలకు సమయం లేదు
ఇక్కడ నిర్ణయాలకు మాత్రమే
సమయం ఉంది మిత్రమా!
కర్మ ఎప్పుడూ ఖాళీగా కూర్చొని
మౌనంగా ఉండదు
కర్మ అన్నీ గమనిస్తూనే ఉంటుంది
అన్యాయం చేసి పొందే
ఆనందం కేవలం క్షణికమే
ఒకరి కన్నీటి వెనకున్న బాధను
నువ్వు హేళనగా చూడకు
మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరికీ
బాధ అనేది సహజం
సంతోషం అనేది సమంజసమే!
బాధ అనేది ఒకరోజు
ఖచ్చితంగా నీ జీవితానికి
సమాధానం చెబుతుంది
ఇప్పుడు నీ జీవితం ఒకలా
భవిష్యత్తులో నీ బ్రతుకు అనేది
ఇంకోలాగా ఉంటుందని గ్రహించు
జీవితాన్ని గొప్పగా ఊహించుకుంటూ
అలా బ్రతికేవారి కన్నా
ఉన్న జీవితాన్ని సైతం
గొప్పగా మార్చుకోగలిగే వాళ్ళే
ఎప్పుడూ ఆనందంగా ఉంటారు.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385

చట్టం సాహితీ లోకం 95814 19999

## అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ తల్లి



ఒక సేవాచిరునవ్వు ఆత్మీయ పిలుపు
మంచితనం అమ్మతనంతో
కోనసీమలోని లంకల గన్నవరం
పల్లె ఇంకా దేశంలో చిగురిస్తూనే ఉంది
మీ త్యాగానికి
అన్న దీపమై
ప్రాణాలను నిలబెట్టిన
కీర్తి ప్రతిష్టలు
విర జిమ్ముతున్న కల్పవృక్షం
మీ పేరు/
అన్నదాతపై ఆనందాల వెలుగు దీపానివై
అమ్మ ప్రేమకు గుర్తుగా జీవితాంతం
ఆకలి జీవితాలను ప్రేమగా ఆత్మీయంగా అనుబంధం కలిపావు/
నీ పేరు కోనసీమలోనే కాదు విశ్వంలోనే వెలుగుతోంది. రాత్రి పగలు లేకుండా కంటికి రెప్పవై
కాలాన్ని ఆపి అతిథి సేవలో తరించిన త్యాగమూర్తి వి
అన్ని దానాల్లో కన్నాఅన్నదానం గొప్పది నిరూపించారు/
డొక్కా సీతమ్మ తల్లి అపర అన్నపూర్ణ అమ్మా ఆకలి అంటే
అర్ధరాత్రి అయినా ఆకలి తీర్చే కరుణా హృదయం నీది/
ఆకలికి కులం లేదు మతం లేదని నిరూపించి జీవితాన్ని నిరతా న్న ధాత్రిగా సార్థకం చేసుకున్న త్యాగశీలి వి/
మండపేటలో అనుపిండి నర సమ్మ భవాని శంకరం పుణ్య దంపతులకు జన్మించి కోనసీమలోని లంకల గన్నవరం డొక్కా జోగయ్య ను వివాహం చేసుకుని అత్తవారింటికి అడిగిపెట్టి వచ్చిన వారందరికీ లేదనకుండా వంట వండి అన్నార్తులకు ఆకలి తీర్చే మీ మానవతా హృదయం హద్దులు లేనిది/
ఆకలి తీర్చడంలో అన్నార్తుల కోసమే నగలు భూములు విక్రయించిమహాత్యాగం చేసి జన హృదయాల్లో నిలిచావు/
బ్రిటిషుసామ్రాజ్య రాజధాని లండన్ మహానగరం నుండి ఏడవ ఎడ్వర్డ్ చక్రవర్తి రాజధర్బార్లో పట్టాభిషేక వార్షికోత్సవ సభకు రమ్మని ఆత్మీయ ఆహ్వానం పంపినానిత్యాన్నదాన నియమంగల డొక్కా సీతమ్మ తల్లి తిరస్కరించింది /
చివరకు ఆమె ఫోటోను రాజ దర్బార్ లోని తొలివరుసలో ఆవిష్కరించి నఅపూర్వ దృశ్యం చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం/
కాలం ఉన్నంతకాలం సీతమ్మ తల్లి
త్యాగం ఉదయిస్తూనే ఉంటుంది/

(28.4.2026 అపర అన్నపూర్ణ, డొక్కా సీతమ్మ తల్లి వర్ధంతి సందర్భంగా రచించిన కవిత)

నడకకవి , అక్షర ప్రవీణ
నల్లా నరసింహమూర్తి
సీనియర్ తెలుగు లెక్చరర్
శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు
కురసాల వారి వీధి
అమలాపురం..533201
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
9247577501



చట్టం సాహితీ లోకం 95814 19999

## నిష్ప్రయోజనమైన జీవితము



వసుధ లోని మానవుని నిష్ప్రయోజనమైన జీవనము,
వలజకు చెందిన నిరుపయోగమైన మొలకెత్తని విత్తనము!

జనించిన ప్రతి మనిషికి కావాలి చదువు సంధ్యలు,
సరిగ లేని అవి కావే నీటిమూటలు!

ప్రణాళిక లేని పథకాలను జూడగ తీరు,
ప్రజలకు కాదే బూడిదలో పోసిన పన్నీరు!

దొంగలు దోచుకుని పోయిన కష్టించి సంపాదించిన ధనము,
దురదృష్టవశాత్తు ఇవ్వదు కాదే ఎటువంటి ఫలితము!

భూమాత ఒడిలో నాటిన మొలకెత్తని విత్తనము,
భూమికి భారముగా నిలిచిన నా అసలైన జీవనము!

ఎంత కష్టించిన కూడా లేదుగా ఫలము,
ఎదుగుదల లేక సత్తువ పోయిన ఫలము!

అడిగాను విత్తనాన్ని ఎందుకు మొలవలేదని?
అది చెప్పింది నీరు గాలి ఇచ్చేవారు లేరని!

అందుకే ప్రతి ఒక్కరికి కావాలి చేయూత,
అప్పుడే మారుతుంది మనిషి యొక్క విధిరాత!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి

చట్టం సాహితీ లోకం 95814 19999

## చట్టం డబ్బున్న వారికి చుట్టం

డబ్బులున్న వారికి నేడు
చట్టం చుట్టం అవుతుంది

డబ్బున్న వారి దగ్గరి కి
న్యాయంనడిచి వస్తుంది

తప్పు చేసి కూడా పెద్ద పెద్ద
క్రిమినల్ లాయర్లను కొంటారు

తప్పుడు సాక్షాలతో కేసులు కొట్టి వేయించుకుంటారు

చెప్పుకోవడాని కే చట్టం
డబ్బుఉన్న వారికి అది చుట్టం

అక్రమ కేసులతో పేదవాడు
శిక్షలకు గురవుతున్నాడు

పెద్ద లాయర్లను పెట్టుకొనే సత్తా పేదవాళ్లకు ఉండదు

వాళ్లకు సరైన న్యాయం అందక శిక్షలకు బలవుతారు

ఎప్పటికైనా ఉన్నవాడిదే
చట్టం న్యాయం కూడా
ఉన్నవాడిచేతిలోనే అధికారం
లేనివాడు సామాన్యుడే

అంతరాలు తొలి గేదెప్పుడు
అందరికీ సమన్యాయం
అందే దెప్పుడో చెప్పండి!!

చట్టాలు కాదు మార్చాల్సింది
పేదలకు అధికారం ఇవ్వండి

అప్పుడే నిజమైన మార్పు
......................................

రచన...సాపాటి ప్రభాకర్
బ్రాహ్మణ కోడూరు గ్రామం
నంది సాహితీ రత్న తెలుగుదేశం అవార్డుల గ్రహీత

......................................

పేద, ధనిక తారతమ్యాలు



# చట్టం సాహితీ లోకం

95814 19999

## తెలుగును తొలగిస్తే


సాదు

అందమైన అక్షరాల ఆవృత్తం
తొలగిస్తే అవును విషాహారం
నడవడికకు అది సుందరహారం
మదినుండి తొలగించు మారణహోమం!

తెలుగన్నది వెలుగునిచ్చు ధీపం
అదితొలగిస్తే అంతాచీకటిమయం
తెలుగు తొలగు అన్న పదం
స్మశానంలో వెలిగే ధీపం!

పురాతన భాషలకే పుత్తడిరూపం
పుడమిపై ప్రకాశించే వెన్నెలధీపం
అరచేతిని అడ్డుపెట్టి ఆపలేం
బుద్ధి మార్చుకుంటే నీకేపుణ్యం!

తెలుగుపదం అంతట చక్కనిపదం
తొలగుతెలుగు అన్నది విషబీజం
భాషపై ప్రయోగిస్తే అవుతవు భారం
తెలుగుజనమంతా సహించనినేరం!

కళ్ళల్లోవత్తులెట్టి కదుపుఅక్షరం
చక్కనైన లిపితో కదులును భావం
మనసంతా మల్లెలై విరియునుప్రాణం
తెలుగువలదు నినాదం చెరిపితేవేదం!

డా:ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు, ఖమ్మం జిల్లా.

# తల్లి మరణించిన బాధలోనూ మ్యాచ్ ఆడిన ముకేశ్ చౌదరి



ముంబయి ఇండియన్స్?పై చెన్నై సూపర్ కింగ్స్ భారీ విజయం సాధించింది. వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్?లో 103 పరుగుల తేడాతో సీఎస్కే నెగ్గింది. అయితే ఈ మ్యాచ్?లో సెంచరీ బాదిన సంజు శాంసన్?తోపాటు బౌలర్ ముకేశ్ చౌదరి డెడికేషన్? పట్ల ప్రశంసలు కురుస్తున్నాయి. తన తల్లి మరణించిన రెండు రోజులకే బరిలోకి దిగడంపై ముకేశ్?ను విశ్లేషకులు మెచ్చుకుంటున్నారు. దీంతో మ్యాచ్?లో ముకేశ్ స్పెషల్ అట్రాక్షన్?గా మారాడు.ఈ మంగళవారం ముకేశ్ చౌదరి తల్లి దీర్ఘకాలిక అనారోగ్యంతో కన్నుముశారు. ఆ సమయంలో అతడు హైదరాబాద్?లో సన్?రైజర్స్?తో మ్యాచ్? ఆడుతున్నాడు. ఈ వార్త అందగానే ముకేశ్ మ్యాచ్ అనంతరం హుటాహుటిన తన సొంత గ్రామం రాజస్థాన్‌లోని భిల్వారాకు వెళ్లాడు. అక్కడ బుధవారం తల్లి అంత్యక్రియల కార్యక్రమాలు పూర్తి చేసుకొని అదే రోజు ముంబయితో మ్యాచ్?కు ముందు చెన్నై జట్టుతో కలిశాడు. తల్లి మరణించిన బాధలోనూ జట్టు అవసరాల కోసం వెంటనే బరిలోకి దిగడం అందర్నీ కలచివేసింది.ముకేశ్?కు ముంబయితో మ్యాచ్?లో తుదిజట్టులో చోటు దక్కింది. ఇక దుఖఃంలో ఉన్న ముకేశ్ చౌదరి ఆ ప్రభావాన్ని తన ఆటపై పడనివ్వలేదు. తొలుత బ్యాటింగ్?లో 7 పరుగులు చేశాడు. అనంతరం బౌలింగ్?లో సత్తా చాటాడు. తన తొలి ఓవర్ ఐదో బంతికే ప్రమాదకరమైన క్వింటన్ డికాక్ వికెట్ పడగొట్టాడు. ఈ వికెట్? తీసినప్పుడు ముకేశ్ ఎలాంటి సంబరాలు చేసుకోలేదు. ఆ సమయంలో అతడు కాస్త ఎమోషనల్ అయ్యాడు. నిశ్శబ్దంగా మైదానంలోనే నిలబడ్డాడు. ఆకాశం వైపునకు వేలు చూపిస్తూ 'అమ్మా, ఇది నీ కోసమే' అన్నట్లుగా ఈ వికెట్?ను తన తల్లికి అంకితం ఇచ్చాడు. మ్యాచ్? అనంతరం చెన్నై కెప్టెన్ రుతురాజ్ వ్యాఖ్యలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ విజయం ముకేశ్?కు అంకితం ఇస్తున్నట్లు చెప్పాడు. అటు సీఎస్కే ప్లేయర్లు కూడా ముకేశ్ తల్లికి నివాళిగా ఈ మ్యాచ్?లో నల్ల ఆర్మ్ బ్యాండ్?లు ధరించి బరిలోకి దిగారు. మాజీ క్రికెటర్ అశ్విన్ దీనిపై స్పందించాడు. తల్లి లేని లోటు ఎప్పటికీ మనకు తెలుస్తుందని, తల్లిదండ్రుల ప్రేమను ఈ ప్రపంచంలో మరెవరూ భర్తీ చేయలేరని అన్నాడు. తన ఓ పాడ్?కాస్ట్?లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు. 'ముకేశ్? తన తల్లిని కోల్పోయాడు. ఆ దుఃఖం నుంచి కోలుకోవడానికి అతనికి కొంత సమయం కావాలి. అయితే ఇలాంటివి జరిగిన తర్వాత కొన్ని రోజులు ఇంట్లోనే ఉండాలని కొందరు అంటారు. మరికొందరు బయటకు వెళ్లి ఆడాలని చెబుతారు. జనాలు ఎప్పుడూ ఏదో ఒకటి అంటూనే ఉంటారు' 'మన సమాజం ఏ స్థాయికి దిగజారిందో నాకు అర్థం కావడం లేదు. అయితే ఇవన్నీ ఉన్నప్పటికీ, అతను మ్యాచ్ ఆడాలని నిర్ణయించుకున్నాడు. ఈ పరిస్థితుల్లో అతడు మ్యాచ్? ఆడాలనే తన తండ్రి, బంధువులు కోరుకుని ఉంటారని నేను కచ్చితంగా చెప్పగలను. ఎందుకంటే అవకాశాలు మళ్లీ ఎప్పుడు వస్తాయో ఎవరికీ తెలియదు. ఈ రోజు అతను ఆడిన తీరు, బౌలింగ్ చేసిన విధానం, అతడు చూపించిన స్ఫూర్తిని ప్రశంసిస్తున్నా. నాలుగు ఓవర్లలో 30 పరుగులిచ్చి ఒక వికెట్ పడగొట్టాడు' 'అయితే నిజంగా ముకేశ్ ఈ మ్యాచ్?లో మరిన్ని వికెట్లు తీయాలని నేను దేవుడిని ప్రార్థించాను. మనం ఏ వయసులో ఉన్నా అమ్మ అమ్మనే. ఆమె లేని లోటు ఎప్పటికీ మనకు తెలుస్తుంది. తల్లిదండ్రుల ప్రేమను ఈ ప్రపంచంలో మరెవరూ భర్తీ చేయలేరు' అని అశ్విని అన్నాడు. /.............

# రిటైర్మెంట్‌తో షాకిచ్చిన సమిత్ పటేల్



ఇంగ్లాండ్ వెటరన్ క్రికెటర్ సమిత్ పటేల్ తన సుదీర్ఘమైన కౌంటీ క్రికెట్ ప్రయాణానికి వీడ్కోలు పలికాడు. గోవాలో జరిగిన వరల్డ్ లెజెండ్స్ ప్రో టీ20 లీగ్‌లో పాల్గొనడమే ఆయన కెరీర్‌కు శాపంగా మారింది. ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) నిబంధనల ప్రకారం, అనుమతి లేని లీగ్‌లలో ఆడే ఆటగాళ్లు ఏడాది పాటు ఇంగ్లీష్ దేశీయ క్రికెట్‌కు అనర్హులు. ఈ నిబంధన కారణంగా సమిత్ పటేల్‌పై 12 నెలల నిషేధం విధించడంతో, ఆయన ఇక ఆడే అవకాశం లేక రిటైర్మెంట్ ప్రకటించక తప్పలేదు. సమిత్ పటేల్ 2008 నుంచి 2015 మధ్య కాలంలో ఇంగ్లాండ్ తరపున 60 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. అంతర్జాతీయ స్థాయిలో కంటే కౌంటీ క్రికెట్‌లో ఆయన ఒక దిగ్గజంగా ఎదిగాడు. నాటింగ్‌హామ్‌షైర్ క్లబ్ తరపున దాదాపు 22 ఏళ్ల పాటు సేవలందించాడు. తన కెరీర్‌లో అన్ని ఫార్మాట్లు కలిపి 25,000 పైగా పరుగులు సాధించడమే కాకుండా, 800 పైగా వికెట్లు తీసి అత్యుత్తమ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. ది హండ్రెడ్ వంటి ప్రతిష్టాత్మక లీగ్‌లలో కూడా ఆయన తన ముద్ర వేశాడు.తన రిటైర్మెంట్ గురించి సమిత్ పటేల్ మాట్లాడుతూ, లీగ్‌లో ఆడితే ఎదురయ్యే పరిణామాల గురించి స్పష్టత ఉంటే తాను ఆ నిర్ణయం తీసుకునేవాడిని కాదని పేర్కొన్నాడు. వచ్చే సీజన్ కోసం కొన్ని కౌంటీ జట్లతో చర్చలు జరుగుతున్నాయని, కానీ ఈ నిషేధం తన అవకాశాలను దెబ్బతీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే, కేవలం ఇంగ్లాండ్ దేశీయ క్రికెట్‌కు మాత్రమే స్వస్తి పలుకుతున్నానని, ప్రపంచవ్యాప్తంగా జరిగే ఇతర ఫ్రాంచైజీ లీగ్‌లలో ఆటగాడిగా కొనసాగుతానని ఆయన స్పష్టం చేశాడు.సమిత్ పటేల్ వీడ్కోలు సందర్భంగా నాటింగ్‌హామ్‌షైర్ క్లబ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించింది. క్లబ్ డైరెక్టర్ మిక్ నెవెల్ మాట్లాడుతూ, పటేల్ కేవలం ఒక ఆటగాడు మాత్రమే కాదని, క్లబ్ చరిత్రలో ఒక చెరగని ముద్ర వేసిన యోధుడని కొనియాడాడు. 22 ఏళ్ల పాటు ఆయన చూపిన అంకితభావం, గెలవాలనే పట్టుదల ఎంతో మంది యువ ఆటగాళ్లకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నాడు. కేవలం సమిత్ పటేల్ మాత్రమే కాకుండా, ఆస్ట్రేలియా ఆటగాడు పీటర్ సిడిల్ కూడా ఇదే లీగ్‌లో ఆడినందుకు నిషేధానికి గురవ్వడం గమనార్హం.

# కమలం గూటికి మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్!



ఆమ్ ఆద్మీ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు సామూహికంగా పార్టీని వీడుతుండటం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, రాఘవ్ చద్దాతో సహా మొత్తం ఏడుగురు ఎంపీలు బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ పరిణామంతో దేశ రాజధాని రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.ఆమ్ ఆద్మీ పార్టీకి రాజ్యసభలో ఉన్న 10 మంది ఎంపీలలో ఏడుగురు ఇప్పుడు బీజేపీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమయ్యారు. రాఘవ్ చద్దా నేతృత్వంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్ ఇప్పటికే బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నేతలను కలిసి సభ్యత్వం తీసుకోగా.. హర్భజన్ సింగ్ సహా మిగిలిన నలుగురు ఎంపీలు త్వరలోనే కాషాయ కండువా కప్పుకోనున్నారు.గత కొంతకాలంగా ఆమ్ ఆద్మీ పార్టీ అగ్ర నాయకత్వంతో రాఘవ్ చద్దాకు విభేదాలు నడుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆప్ ఎంపీలైన సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, రాజేంద్ర గుప్తా, స్వాతి మలివాల్, విక్రమ్‌జీత్ సాహ్ని అందరూ తమ దారిని మార్చుకున్నట్లు స్పష్టం చేశారు. పార్టీలో అంతర్గత పరిస్థితులు సరిగ్గా లేకపోవడమే ఈ నిర్ణయానికి కారణమని తెలుస్తోంది.భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ 2022 మార్చిలో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. అప్పట్లో పంజాబ్ నుంచి ఆ పార్టీ హర్భజన్ సింగ్‌ను రాజ్యసభకు పంపింది. అయితే గత కొంతకాలంగా హర్భజన్ సింగ్ రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ.. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో వ్యాఖ్యాతగా బిజీగా ఉన్నారు. పార్టీ మార్పుపై ఆయన సోషల్ మీడియాలో ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ.. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ స్పందిస్తూ.. భజ్జీ తన ఫోన్ కాల్స్‌కు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ బలం గణనీయంగా పడిపోనుంది. 10 మంది సభ్యుల నుంచి కేవలం ముగ్గురు సభ్యులకు ఆ పార్టీ పరిమితం కానుంది. మరోవైపు దేశవ్యాప్తంగా విస్తరించాలని చూస్తున్న ఆప్‌కు ఇది కోలుకోలేని దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఏడుగురు ఎంపీల రాకతో ఎగువ సభలో బీజేపీ బలం మరింత పెరగనుంది.

# ధోనీ రికార్డును బ్రేక్ చేసిన సంజూ శాంసన్




గుజరాత్ టైటాన్స్ (+u)తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) ఓపెనర్ సంజూ శాంసన్ బ్యాటింగ్‌లో త్వరగా అవుట్ అయినప్పటికీ, ఒక అరుదైన మైలురాయిని అధిగమించి వార్తల్లో నిలిచారు. కేవలం 11 పరుగులు మాత్రమే చేసిన సంజూ, లీగ్ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

**వేగంగా 5000 పరుగులు: ధోనీ, రైనా వెనుకే!**

ఐపీఎల్ కెరీర్‌లో 5000 పరుగుల మైలురాయిని అత్యంత తక్కువ బంతుల్లో చేరుకున్న మూడో బ్యాటర్‌గా సంజూ శాంసన్ రికార్డు సృష్టించారు.

సంజూ స్పీడ్: ఆయన కేవలం 3,555 బంతుల్లోనే ఈ ఘనత సాధించారు.

ఎవరిని అధిగమించారు?: ఈ క్రమంలో సీఎస్‌కే దిగ్గజం ఎంఎస్ ధోనీ (3,691 బంతులు) రికార్డును సంజూ బ్రేక్ చేశారు. అలాగే సురేష్ రైనా (3,620), కేఎల్ రాహుల్ (3,688)లను కూడా ఆయన వెనక్కి నెట్టారు.

ముందున్నది వీరే: బంతుల పరంగా సంజూ కంటే ముందు ఏబీ డివిలియర్స్ (3,288 బంతులు), డేవిడ్ వార్నర్ (3,554 బంతులు) మాత్రమే ఉన్నారు.

సీఎస్‌కే అభినందనలు

సంజూ శాంసన్ సాధించిన ఈ అరుదైన ఘనతను గుర్తిస్తూ ఐపీఎల్ అధికారిక వర్గాలు మరియు జూఖ యాజమాన్యం సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్టులు చేశాయి. ప్రస్తుత సీజన్‌లో సీఎస్‌కే తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న సంజూ, తన అటాకింగ్ గేమ్‌తో జట్టుకు కీలకమైన ఆస్తిగా మారారు. స్వల్ప స్కోరుకే అవుటైనా, ఈ రికార్డుతో అభిమానులు ఖుషీ అవుతున్నారు.

# ఆ సినిమాలు పూర్తయ్యాకే మళ్లీ డైరెక్షన్: ధనుష్



తమిళ స్టార్ హీరో ధనుష్ తన తాజా చిత్రం 'కర' ప్రమోషన్స్ సందర్భంగా తన దర్శకత్వ భవిష్యత్తు మరియు తన కెరీర్‌ను మలుపు తిప్పిన సినిమా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ధనుష్ ఇప్పటికే దర్శకత్వంలో తన ముద్ర వేసినప్పటికీ, మళ్ళీ మెగాఫోన్ పట్టడానికి కొంత సమయం పడుతుందని స్పష్టం చేశారు.ప్రస్తుతం రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో సినిమా చేస్తున్నట్లు, అలాగే మరో ముగ్గురు దర్శకులతో సినిమాలు లైనప్‌లో ఉన్నాయని తెలిపారు.అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'వడ చెన్నై 2' కూడా చేయాల్సి ఉందని గుర్తు చేశారు. ఈ సినిమాలన్నీ పూర్తయిన తర్వాతే మళ్ళీ దర్శకత్వం వైపు అడుగులు వేస్తానని ధనుష్ వెల్లడించారు.

'పొల్లాధవన్': విమర్శల నుంచి చప్పట్ల వరకు..

వెట్రిమారన్ దర్శకత్వంలో వచ్చిన 'పొల్లాధవన్' సినిమా తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని టర్నింగ్ పాయింట్ అని ధనుష్ ఎమోషనల్ అయ్యారు."ఈ సినిమాకు ముందు నా ఫిట్‌నెస్, శరీరాకృతిపై చాలా విమర్శలు వచ్చాయి. వాటన్నింటికీ సమాధానం చెప్పాలనే కసితో సిక్స్ ప్యాక్ చేశాను" అని ఆయన చెప్పారు.తన లుక్‌కు ప్రేక్షకులు థియేటర్లలో చప్పట్లు కొట్టడం ఆ సినిమాతోనే మొదలైందని, అందుకే ఆ చిత్రం తన హృదయానికి ఎంతో దగ్గరని ధనుష్ పేర్కొన్నారు.

విఘ్నేష్ రాజా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో ధనుష్, మమితా భార్యాభర్తలుగా కనిపించనున్నారు. ఈ నెల 30న తమిళంతో పాటు తెలుగులోనూ ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.అలాగే, జయరాం, సూరజ్ వెంజరమూడు, కేఎస్ రవికుమార్, కరుణాస్ కీలకపాత్రలు పోషించారు. వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఇషారి కె గణేష్ నిర్మించారు.

# గాయపడ్డ సింహంలో పులిహోర పాట




'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు తరుణ్ భాస్కర్. ఆయన.. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి నాయకానాయికలుగా నటించిన ఈ సినిమాని కశ్యప్ శ్రీనివాస్ తెరకెక్కించారు. పవన్ సాదినేని సమర్పణలో సప్తస్వ మీడియా వర్క్స్, పీఓవీ స్టోరీస్, జీ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. ఈ చిత్రం మే 1న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. 'ప్రేమకి పులిహోర కలిపామా.. ఇలాగ రాచేసి.. పెళ్లికి రూటే వేశామా.. మరోటి జతచేసి' అంటూ సరదాగా సాగిన ఈ పాటకు స్వీకర్ అగస్త్యే స్వరాలతో పాటు సాహిత్యమందించారు. అనురాగ్ కులకర్ణి ఆలపించారు. ఇందులో తరుణ్ – మానసల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. ఇది ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఓ ట్రెండీ కథతో రూపొందిన సినిమా. దీనికి సూర్య ప్రకాశ్ జ్యోసుల కథ అందించగా.. విద్యా సాగర్ చింత ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999